# ప్రతి బ్యాంకులో సీసీ కెమెరాలు, సెక్యూరిటీ గార్డ్స్ ను ఏర్పాటు చేసుకోవాలి : వన్ టౌన్ సీఐ రెడ్డప్ప



**ధర్మవరం,జూన్29.అక్షర టైమ్స్:-** పట్టణంలోని వన్ టౌన్ పరిధిలో గల ప్రతి బ్యాంకులో ఉన్న మేనేజర్లందరూ కూడా తమ తమ బ్యాంకుల్లో సీసీ కెమెరాలు, అదేవిధంగా పట్టణంలో ఏటీఎంలు ఉన్నచోట తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని వన్ టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్టౌన్ పరిధిలోని అన్ని బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లకు నోటీసులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలో అధికంగా బ్యాంకుకు సంబంధించిన ఏటీఎం లో నేరాలు అధికంగా జరుగుతున్నందువలన సదరు బ్యాంకు నందు సీసీ కెమెరాలు సెక్యూరిటీ గార్డ్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని తెలపడం జరిగిందన్నారు. అదేవిధంగా బ్యాంకు నందు నైట్ వాచ్మెన్ కూడా నియమించుకోవాలని తెలపడం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన బ్యాంకు మేనేజర్లు మాట్లాడుతూ తప్పనిసరిగా పై అధికారులకు తెలిపి సమస్యను పరిష్కరించుకుంటామని వారు హామీ ఇచ్చారు.

# రైతుల సమస్యలను పరిష్కరించండి ఏపీ రైతు సంఘం



**ధర్మవరం,జూన్29.అక్షర టైమ్స్:-** రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు చిగిచెర్ల గ్రామం రైతుల కొరకు స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూచిగిచెర్ల గ్రామం రైతుల చిగిచెర్ల గ్రామంలో సర్వే నంబర్ 208,209,210,211,212 గల రైతు లు దాదాపుగా 19 మంది గతంలో నుంచి వెళ్లే దారిని శివారెడ్డి అనే రైతు దారిని అడ్డగించడం జరుగుతున్నదని అనేక పర్యాయాలు అధికారుల దృష్టికి సమస్యను తీసుకొని రావడం జరిగినదని అయితే అధికారులు స్పందించ లేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా చిగుచెర్ల గ్రామ రైతులకు దారి కల్పించే విధంగా తహసిల్దార్ చర్యలు చేపట్టాలని ధర్నా సందర్భంగా తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ హెచ్ భాష కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జే వి రమణ, గ్రామ మహిళ రైతులు కామాక్షి, పుష్పావతి,అశ్వత్తమ్మ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలియో నోడల్ ఆఫీసర్,జిల్లా డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఇన్చార్జ్ అధికారులు




**ధర్మవరం,జూన్29.అక్షర టైమ్స్:-** మండల పరిధిలోని పలు గ్రామాలలో పల్స్ పోలియో నోడల్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ ఇంచార్జ్ డాక్టర్ చెన్నారెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వన్నప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ధర్మవరం మండలం దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొట్లూరు గ్రామం, పల్స్ పోలియో బృందాలు రెండవ రోజు మూడవరోజు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తారు అని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా వైద్య సిబ్బంది ఏమైనా తప్పులు చేస్తున్నారా? అన్నది గమనించడం జరిగిందన్నారు.అలాగే 5 సంవత్సరాల లోపు పిల్లలకి పోలియో చుక్కలు వేశారా లేదా అన్నది గ్రామ ప్రజల నుంచి ఆరా తీయడం జరిగిందన్నారు. అలాగే వ్యాక్సిన్ వైల్ మానిటర్ గురించి గమనించడం జరిగింది అన్నారు. అలాగే వైద్య సిబ్బంది వన్స్ పోలియోకు సంబంధించిన విషయాలలో ఫాలోఅప్ చేస్తున్నారా? లేదా? అన్నది గమనించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. పుష్పలత, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# 100 మెగావాట్ల సోలార్ నిర్మాణానికి భూమిపూజ కు హాజరైన జేసి ప్రభాకర్ రెడ్డి





**తాడిపత్రి,జూన్29.అక్షర టైమ్స్:-** మండల పరిధిలోని తలారిచేరువు గ్రామం నందు సోమవారం (IRP INFRATECH LTD) ఐ.ఆర్.పి ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించనున్న 100 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న 100 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ కి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా (IRP INFRATECH LTD) ఐ.ఆర్.పి ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రఘు వేమూరి మాట్లాడుతూ.. సుమారు ఆరు నెలల్లో ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తిచేసి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సోలార్ ప్రాజెక్ట్ ద్వారా పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రాంతానికి విశేష ప్రాధాన్యం లభించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో (GENCO) జెన్కో అధికారులు, సంస్థ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాజ్ వే నిర్మాణాన్ని వేగవంతం చేయండి ఎమ్మెల్యే పరిటాల సునీత

**పండమేరు వంకపై కాజ్ వే నిర్మాణ పనులు పరిశీలన**

**వర్షం రాకతో పనుల ఆలస్యం.. స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే**

**కాజ్ వే కోసం అవసరమైన మరిన్ని నిధులు తీసుకొస్తామన్న సునీత**



**అనంతపురం,జూన్29.అక్షర టైమ్స్:-** రాప్తాడు నుంచి జేఎన్టీయూ మీదుగా అనంతపురం నగరానికి వచ్చే మార్గంలో లో-లెవెల్ కాజ్ వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాప్తాడు నియోజకవర్గ కేంద్రం నుంచి చిన్మయనగర్, జేఎన్టీయూ మీదుగా అనంతపురం నగరానికి వెళ్లే మార్గంలో 4కోట్ల అంచనాలతో పండమేరు వాగుపై ఈ కాజ్ వే నిర్మాణాన్ని చేపట్టారు. ఏప్రిల్ 7న ఎమ్మెల్యే సునీత ఈ పనులను ప్రారంభించగా ఇటీవల కురిసిన వర్షాలతో కొంత ఆలస్యంగా పనులు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సునీత సోమవారం రోజు స్వయంగా ఈ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పండమేరు వాగుపై సరైన దారి లేక రాప్తాడు మండల ప్రజలతో పాటు హిందూపురం, పెనుకొండ ప్రాంతాల నుంచి జేఎన్టీయూకు వచ్చే విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడేవారని ఈ సందర్భంగా సునీత అన్నారు. అందుకే రూ. 4కోట్ల వ్యయంతో ఈ పనులు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం జిల్లా మినరల్ ఫండ్స్ నుంచి రూ. 2కోట్లు మంజూరయ్యాయన్నారు. మరో 2కోట్ల నిధులు రావాల్సి ఉందని.. త్వరలోనే అవి మంజూరు చేయిస్తామన్నారు. ప్రజా సౌకర్యార్థం వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి మెరుగైన రహదారి సౌకర్యాన్ని కల్పిస్తామని ఆమె తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫోకస్

**ఐసీడీఎస్ అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి సమీక్ష**

**పిల్లలకు పరిశుభ్రమైన వాతావరణం, పోషకాహారం ఉండాలి**

**లోపాలు ఉంటే వెంటనే గుర్తించి సరిదిద్దాలని ఎమ్మెల్యే ఆదేశం**



**అనంతపురం,జూన్29.అక్షర టైమ్స్:-** అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు సంబంధించి తన క్యాంప్ కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అంగన్వాడి సెంటర్ పనివేళలు, సిబ్బంది సమయపాలన, పిల్లల హాజరు శాతం కచ్చితంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందించే ఆహారం క్రమం తప్పకుండా ఇస్తున్నారా, స్టాక్ రిజిస్టర్ వంటివి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెను అమలు కావాలన్నారు. గుడ్ల పరిమాణం, కాలపరిమితి ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. కిట్లు, ఇతర సామగ్రి, కేంద్రంలో మౌలిక సదుపాయాలు వంటివి చూసుకోవాలన్నారు. భవనం సురక్షితంగా ఉందా, సరిపడా వెంటిలేషన్, ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్, కిచెన్ వంటి వాటిపై పర్యవేక్షణ ఉండాలన్నారు. వీటిన్నింటిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉండాలన్నారు. గర్భిణులు, బాలింతలు, 0-6 సంవత్సరాల పిల్లలకు సేవలు పూర్తిగా అందుతున్నాయా?, పంపిణీ సక్రమంగా జరుగుతోందా, టీకాలు, బరువు, ఎత్తు నమోదు సక్రమంగా జరుగుతున్నాయా? వంటి వాటిపై క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేయాలన్నారు. లోపాలు ఉంటే వెంటనే గుర్తించి సరిదిద్దాలన్నారు. నాణ్యతతో పాటు అన్నింటిపై అధికారులు క్రమం తప్పకుండా ఫీల్డ్ ఇన్స్పెక్షన్లు నిర్వహించి నివేదిక సమర్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

# ఐఐటిలో ఎంపికైన 18 మంది విద్యార్థినులకు ఘన సన్మానం

**ఐఏఎస్/ఐపీఎస్ లక్ష్యంగా ఉచిత యూపీఎస్సీ కోచింగ్, (NCERT) ఎన్సిఇఆర్టీ పుస్తకాల పంపిణీ**

**బీఎస్ఆర్ పాఠశాల నుండి ఐఐటిలో ఎంపికైన 18 మంది విద్యార్థినులకు ఘన సన్మానం**

**ప్రతిభను ప్రోత్సహించడంలో సత్యకుమార్ ఎల్లప్పుడూ ముందుంటారు**

**ఐఐటితో ఆగొద్దు - ఐఏఎస్, ఐపీఎస్ లక్ష్యంగా ముందుకు సాగాలి: హరీష్ బాబు**

**కలలు కనండి - కష్టపడండి.. దేశసేవలో నిలవండి : హరీష్ బాబు**





**ధర్మవరం,జూన్29.అక్షర టైమ్స్:-** ధర్మవరం పట్టణంలోని బిఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి ఇటీవల ఐఐటిలో ఎంపికైన 18 మంది విద్యార్థినులకు సోమవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు పాఠశాల ఆవరణలో ఈ ప్రత్యేక ప్రోత్సాహ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇటీవల నిర్వహించిన ఐఐటి ఎంపికల మొదటి విడతలో 15 మంది విద్యార్థినులు ఎంపిక కాగా, అనంతరం జరిగిన కౌన్సెలింగ్‌లో మరో 3 మంది విద్యార్థినులు ఎంపిక కావడంతో మొత్తం 18 మంది విద్యార్థినులు ఈ అరుదైన ఘనతను సాధించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, అభిరామ్ ఐఏఎస్ అకాడమీ సీఈవో అభిరామ్, బిఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి పాల్గొని విద్యార్థినీలకు సివిల్ సర్వీసెస్‌కు అవసరమైన ఎన్సిఇఆర్టీ (NCERT) పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసి, విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో, సంస్కృతి సేవ సమితి సహకారంతో, హైదరాబాద్‌కు చెందిన అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ద్వారా ఈ 18 మంది విద్యార్థినులకు ఉచిత యూపీఎస్సీ (ఐఏఎస్/ఐపీఎస్) కోచింగ్ అందించడం జరుగుతుంది, ప్రభుత్వ పాఠశాల నుంచి ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థినులు ఐఐటిలో సీట్లు సాధించడం ధర్మవరానికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థినులు ఐఐటిలో ప్రవేశం సాధించడం గొప్ప విజయమే కాకుండా, భవిష్యత్తుకు బలమైన పునాది. ఇక్కడితో ఆగకుండా మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి. భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ వంటి అత్యున్నత సివిల్ సర్వీసుల్లో రాణించి, సమాజానికి సేవ చేయాలి. మంత్రి సత్యకుమార్ యాదవ్ విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు అని అన్నారు. విద్యార్థినుల ప్రతిభను గుర్తించి వారికి ఉన్నత విద్యతో పాటు సివిల్ సర్వీసుల దిశగా మార్గనిర్దేశం చేయడం ద్వారా ధర్మవరం నుంచి మరింత మంది జాతీయ స్థాయి ప్రతిభావంతులు ఎదగాలని హరీష్ బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, అభిరామ్ ఐఏఎస్ అకాడమీ సీఈవో అభిరామ్, ప్రసాద్, యువర్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ నాగేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప్‌రెడ్డి శ్రీలత ఆరోపణలు నిరాధారం వాస్తవాలు కాదు



**వ్యక్తిగత కుటుంబ వివాదాన్ని ఎల్ఐసీపైకి మళ్లించే ప్రయత్నం..**

**ఎల్ఐసి ఆఫీసు కు కానీ బ్రాంచ్ మేనేజర్ గానీ డిఒ ఎలాంటి సంబంధం లేదు**

**వాస్తవాలను వక్రీకరిస్తున్నారని వివరణ**



**ధర్మవరం,జూన్29.అక్షర టైమ్స్:-** ధర్మవరం ఎల్ఐసీ కార్యాలయానికి సంబంధించిన వివాదంలో ఎల్ఐసి రాజారెడ్డి పై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆయనకు ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని సంబంధిత వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. వారి వివరణ ప్రకారం, దండ్లపల్లి గ్రామానికి చెందిన మారక ప్రతాప్‌రెడ్డి శ్రీలత చేస్తున్న ఆరోపణల వెనుక అసలు కారణం ఎల్ఐసీ డబ్బులు 24000 చేతికి ఇవ్వడం జరిగింది రాజారెడ్డి స్వస్థత చేశారు. ఎల్ఐసి కి సంబంధించిన బాండ్ మెచ్యూరిటీ ఫారం ఆధార్ కార్డు లెటరు ఎల్ఐసి కి సంబంధించిందుకొని ఎల్ఐసి రాజారెడ్డికి అందజేశారు. రాజారెడ్డి పేరు మీద ఉన్న మూడు ఎకరాలు కొత్తచెరువు ఎమ్మార్వో ఆఫీస్ లో ఫోర్జరీ సంతకాలు చేసి తన పేరు మీదకి మార్చుకున్నాడు గత మే నెలలో 4వ తారీకు నాకు తెలియకుండా మూడు ఎకరాలు ప్రతాప్ రెడ్డి కూతురు పేరు మీద బుక్కపట్నం రిజిస్టర్ ఆఫీసులో ప్రతాప్ రెడ్డి కూతురు మరక గౌతమికి రిజిస్టర్ చేయించాడు. ఆ విషయం తెలిసిందనే నా మీదకు తప్పుడు ఆరోపణలు చేశారు.కుటుంబ వ్యవహారం కాదని, కుటుంబ సభ్యుల మధ్య నెలకొన్న వ్యక్తిగత ఆస్తి, కుటుంబ విభేదాలేనని పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఎల్ఐసీ ఏజెంట్ రాజారెడ్డి, ఆయన తమ్ముడు ప్రతాప్‌రెడ్డి మధ్య చాలా కాలంగా కొనసాగుతున్న వ్యక్తిగత తగాదాలను ఇప్పుడు ఎల్ఐసీ కార్యాలయానికి, అధికారులకు ఆపాదించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎల్ఐసి రాజారెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, పాలసీ చెల్లింపులు లేదా వ్యక్తిగత వివాదాలతో ఆయనకు సంబంధం లేదని చెబుతున్నారు.ఎల్ఐసి ఆఫీసు కు కానీ బ్రాంచ్ మేనేజర్ గానీ డిఒ ఎలాంటి సంబంధం లేదు. అయినప్పటికీ ఆయన పేరును ఉద్దేశపూర్వకంగా వివాదంలోకి లాగడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. అలాగే మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలు పూర్తిగా ఏకపక్షంగా ఉన్నాయని, సంబంధిత ఆధారాలు, అధికారిక విచారణ పూర్తికాకముందే అధికారులపై ఆరోపణలు చేయడం తగదని పేర్కొన్నారు. వాస్తవాలు వెలుగులోకి రావాలంటే అధికారిక విచారణ జరగాలని, విచారణలో ఎవరి తప్పు ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత కుటుంబ విభేదాలను ప్రభుత్వ సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగేలా ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని, నిరాధార ఆరోపణలతో ఉద్యోగుల ప్రతిష్ఠను దెబ్బతీయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సంబంధిత వర్గాలు కోరాయి.

# ఎరువులపై కేంద్రం విధానం మారాలి



దేశవ్యాప్తంగా అన్ని రకాల ఎరువులను కలిపి సుమారు 6 కోట్ల 20 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగిస్తున్నారు. ఇందులో తెలంగాణ వినియోగం సుమారు 44 లక్షల మెట్రిక్ టన్నులు, అంటే జాతీయ స్థాయిలో 7 శాతానికి సమానం. అలాగే మొత్తం దేశంలో రెండు సీజన్లు కలిపి ఒక సంవత్సరంలో సాగవుతున్న విస్తీర్ణం 54 కోట్ల 84 లక్షల ఎకరాలు, అందులో తెలంగాణ వాటా 4 శాతం మాత్రమే. అంటే, 4 శాతం సాగు విస్తీర్ణంతో ఉన్న తెలంగాణ, దేశ ఎరువుల వినియోగంలో 7 శాతం వాటా కలిగి ఉండటం వల్ల, రాష్ట్రంలోని సగటు ఎరువుల వినియోగం దేశ సగటుతో పోలిస్తే దాదాపు 80 శాతం అధికంగా ఉందని అర్థమవుతున్నది. అంతేకాక, వినియోగంలో వివిధ రకాల ఎరువుల మధ్య సమతుల్యత లోపించడమే కాకుండా, వాటి మధ్య వ్యత్యాసం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా వినియోగిస్తున్న ఎరువుల్లో 60 శాతం వరకు యూరియానే ఉంది. తెలంగాణ యూరియా వాటా సుమారు 43 శాతం. అయితే తెలంగాణలో గత 7, 8 సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది యూరియా వినియోగం సుమారు ఒక లక్ష మెట్రిక్ టన్నులు పెరుగుతూ వస్తోంది. దీనికి ప్రధాన కారణాలు భూగర్భజలాల పరిమాణం పెరగడం, సాధారణ వర్షపాతం నమోదవడం వల్ల రెండవ పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగడమే. ఇటీవల యూరియా కొరతపై రైతుల్లో ఆందోళనకు అసలు కారణం యూరియా వినియోగం అనూహ్యంగా పెరగడం కాదు. సాధారణంగా, ప్రతి పంట సీజన్ ప్రారంభ దశలో యూరియా చాలా తక్కువ మోతాదులో వేయాలి. అయినా, చాలా సందర్భాల్లో రైతులు ముందస్తుగా ఎక్కువ మొత్తంలో యూరియాను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. అంతేకాకుండా, యూరియాకు ఉన్న నికర ధర ఇతర ఎరువులతో పోలిస్తే చాలా తక్కువగా ఉండటంతో, అవసరం ఉన్నా లేకపోయినా ఎక్కువగా వాడుతున్నారు. వాస్తవానికి, పంట సీజన్ తొలి మాసంలో ఎక్కువగా వాడాల్సిన ఎరువులు డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్ వంటి పోషక ఎరువులే. కానీ, ఈ ఎరువుల ధరలు యూరియాతో పోలిస్తే దాదాపు 6 నుంచి 7 రెట్లు ఎక్కువగా ఉండటంతో, రైతులు యూరియాపై ఆసక్తి చూపుతున్నారు. ఈ ధరల వ్యత్యాసం వల్ల అవసరానికి మించి యూరియా వినియోగం పెరుగుతున్నది. ప్రస్తుతం 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266 కాగా, ఇదే పరిమాణంలో డీఏపీ లేదా కాంప్లెక్స్ ఎరువులకు రూ.1500 నుంచి రూ.1800 వరకు ధర ఉంది. ఈ ధరల వ్యత్యాసానికి మూల కారణం కేంద్ర ప్రభుత్వపు లోపభూయిష్ఠ ఎరువుల ధరల విధానమే. దీనివల్ల యూరియా వినియోగం రోజురోజుకీ పెరుగుతున్నది. అదే సమయంలో, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఆ స్థాయిలో పెరగకపోవడంతో, ఎరువుల వినియోగంలో అసమతుల్యత పెరుగుతోంది. ప్రస్తుత ఎరువుల సబ్సిడీ విధానం ప్రకారం, యూరియాపై దాదాపు 90శాతం సబ్సిడీ ఇస్తున్నారు. అదే సమయంలో డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులపై 60శాతం నుంచి 65శాతం సబ్సిడీ మాత్రమే ఉంది. ఉదాహరణకు, 45 కిలోల యూరియా బస్తాకు వాస్తవ వ్యయం రూ.2800 ఉన్నా, రైతు ప్రస్తుతం చెల్లిస్తున్న ధర కేవలం రూ.266 మాత్రమేబీ మిగతా మొత్తం కేంద్ర ప్రభుత్వ సబ్సిడీయే. ఇదే యూరియాపై 1970లో కేవలం 10శాతం సబ్సిడీ ఉండేది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఉదాహరణకు, ప్రస్తుతం ఒక కిలో నత్రజనిపై కేంద్ర ప్రభుత్వం రూ.43 సబ్సిడీ ఇస్తోంది. అదే సమయంలో, ఒక కిలో పొటాష్‌పై కేవలం రూ.2.40, ఒక కిలో సల్ఫర్‌పై రూ.2.60 మేరకే సబ్సిడీ ఉంది. ఈ విధమైన ధరల అసమతుల్యత, సబ్సిడీలో వ్యత్యాసం వల్ల, యూరియాపై రైతులు ఆధారపడుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సహజ వ్యవసాయం, జీవన ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేసింది. అయితే, ఈ ప్రయత్నంలో జీవన ఎరువుల వినియోగంపై సబ్సిడీ లేనందున, రైతులు ఆశించిన స్థాయిలో ఈ ఎరువుల వాడకం వైపు మళ్లడం లేదు. ఉదాహరణకు, ఒక 45 కిలోల యూరియా బస్తాలో ఉన్న నత్రజనిని జీవన ఎరువుల ద్వారా అందించాలంటే సుమారు 20 క్వింటాళ్లు వేయాలి.